# చర్విత చర్వణం

చంటిపిల్ల గీపెడుతున్నది. పిల్లలు అన్నమే అమ్మా అని గోల పెడుతున్నారు. చీకటి పడుతున్నది. ఆయన ఇంటికివచ్చే వేళవుతున్నది. ఇల్లంతా అగోరామయంగా వున్నది ఎట్లాగయినా ఆయన వచ్చేటప్పటికి ఇల్లు చక్కపెట్టుకోం దామని సత్యవతి ప్రతిరోజూ ప్రయత్ని స్తుంది. కాని, ప్రతిరోజూ రామారావు ఇంటికి వచ్చేటప్పటికి ఇట్లాగేవుంటుంది.

వస్తూనే ఆఫీసు గుడ్డలువిప్పి లుంగి కట్టు కొని కాళ్ళూచేతులూ కడుక్కొని చంటి పిల్లను చేతుల్లోకి తీసుకుంటాడు అగివర కల్లా యేమిచేసినా వూరుకోని ఆరునెలల పసిగుడ్డు ఏడుపంతా మరచిపోతుంది ఊఁ అంటుంది నవ్వు ముఖం పెట్టి.

పసిదాన్ని నెమ్మదిగా చాపమీద పడుకో పెట్టి పిల్లలకు అన్నంపెడతాడు రామారావు. "నేను వస్తున్నా కొంచెంసేపు, అట్లా కుర్చీ వేసుకూర్చోండి" అంటుంది తను.

మాటయితే అంటుంది. కాని పని తీరిక కావద్దూ? పొద్దున అనంగా నాలుగుమెతు కులు కసిగి ఆఫీసుకువెళ్ళిన రామారావు ఎంత అలసిపోయి వుంటాడూ? ఎంత తొందరగా చేద్దామని ప్రయత్నించినా వంట తెమలదు. అవతల పొయిమీద ఏదో ఒకటి ఉడుకుతూవుంటుంది. పొయిమీద గిన్నె పొయ్యిమీదనే వదిలిపెట్టివచ్చి పిల్ల లకు అన్నంపెటడం ఎట్లా? ఆ పిల్లలు అన్నానికి కొంచెంసేపు ఆగరాదూ? ఆగ తారు రోజూ ఆగుతూనేవుంటారు కాని, ఎంతసేపని ఆగుతారూ? ఆకలవుతూంటే కొంచెంసేపు ఆగమని పిల్లలకు చెప్పడం సులభమా? తాను చెప్ప లేదు. వంట కావాలి వంట ఆలస్యమయితే భర్తకు ఆకలి ఎక్కువయి కోపంవస్తుందేమోననే భయం వల్ల తాను వంటయిల్లు వదలిరాలేదు రామా రావు ఇంటికివచ్చి పసిదాన్ని ఆడించి, పిల్ల లకు అన్నంపెడతాడు పిల్లలకు అన్నం పెడుతూనే ఇల్లంతా సర్దుతాడు.

ఆయనకు ఇంత ఓపిక ఎట్లావస్తుందో? తెల్లవారుఝామునే లేస్తాడు. గంట గంట న్నరసేపు ఆఫీసుపని చూచుకొని కుంపటి అంటిస్తాడు కాఫీకి నీళ్ళు పెడతాడు. ఈలోగా తనకు మెలకువవచ్చి లేస్తే సరే సరి లేకపోతే కాఫీకూడా కాస్తాడు.

సత్యవతి ఆలోచిస్తున్నది. ఆలోచిస్తూ పిల్లలగోడవ వినిపించుకోకుండా వంట యింట్లో సతమతమవుతున్నది.

అంతలో రామారావు రానేవచ్చాడు. వస్తూనే పసిదాన్ని చేతుల్లోకి తీసు కున్నాడు. పందెంవేసినట్లు అది ఏడుపు మానింది. అదివరకల్లా "అన్నమే అమ్మా" అని అరిచే అయిదేండ్లబాబు "నాన్న వచ్చాడు" అంటూ రామారావు దగ్గర చేరాడు. "చెల్లాయి నా పుస్తకం చింపిందమ్మా" అని అదివరకల్లా విసిగించిన పెద్దపిల్ల "నాన్న వచ్చాడు" అంటూ వంటయింట్లోకి వెళ్ళి చెంబుతో నీళ్ళుతెచ్చి "కాళ్ళు కడుక్కో నాన్నా మంచి నీళ్ళు తెస్తా" అన్నది. ముందు ఒక చాపతీసుకురా తల్లీ అన్నాడు రామా రావు. పెద్దపిల్ల చాపతెచ్చింది. ఒక గుడ్డ కూడా తెచ్చి చాప వేసి దానిమీద పక్క వేసింది. రామారావు నెమ్మదిగా పసిదాన్ని చాపమీద పడుకోపెట్టాడు "ఏయ్‌పాపా" అంటూ బాబు దానిదగ్గర కూర్చున్నాడు. అది ఏడుపుమానింది.

## వి. యస్. అవధాని

రామారావు తరువాత పనికి ఉపక్రమిం చాడు. ఇదే దినచర్య. నిత్యజీవితంలో మామూలు సన్నివేశాలివి ఇప్పుడు. ప్రస్తుతం ఇట్లాగే జరిగిపోతున్నది. రామారావు చేసినా తానుచేసినా ఒకటే! పిల్లలందరినీ సర్దాలి. ఇంట్లోపని ఆడది చేస్తున్నదా లేక మగవాడు చేస్తున్నాడా అన్న సమస్య ఇప్పుడు ఇక్కడ రాకపోవచ్చు. కాని ఎల్ల కాలం ఇట్లా జరిగిపోతుందా? జరిగిపోయే అవకాశం వున్నదా?

ఎక్కడైనా పనివుండి రామారావు ఆల స్యంగా వస్తాడు ఆనాడు ఇల్లంతా తన కొక నరకమవుతుంది.

ఆఫీసులో పని తెమలక రామారావు ఆల స్యంగా వస్తాడు. నానా యాతనలూపడి పిలలనుతిను, సర్దిగలుగుతుంది. వాళ్ళ ధర్మాన వాళ్ళు ఏదో ఒక విధంగా పడి నిద్రపోతారు.


* * *

సత్యవతి రోజూ చాలాసేపు ఈ విష యంగురించి ఆలోచిస్తుంది. భర్త ఇంట్లో ఉన్నంతసేపూ ఆలోచించనివ్వడు ఏదో ఒకపని వుంటుంది తను ఒక వేళ ఏదయినా మరచిపోతే భర్తయే ఆ పని తన కళ్ళఎగుట చేస్తూవుంటే సహించడం ఎట్లా? సహించక చేసే దేమిటి?

పోనీ పనిమనిషిని పెట్టుకుంటే... పని మనిషి ఏమిచేస్తుంది? నీళ్ళుతెస్తుంది. అంట్లు తోముతుంది ఇల్లువూడుస్తుంది. ఆ మాటకు వస్తే అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే యీ రోజులలో పనిమనిషి చెయ్యనిపని అంటూ వున్నదా యేమిటి? అన్నీ చేస్తుంది పని మనిషి. కాని, డబ్బో?

నెలజీతం సరిగ్గా పదిరోజులకు చాలడం లేదు. పొలంమీద వచ్చే అయిగువందలూ నాలుగు నెలల్లో అయిపోతవి. ఇంకానయం.

రామారావు పద్యాలురాసీ, ఉపన్యా సాలుచేసీ నెలకు ఏ పాతికో పరకో తెస్తాడు. వేడినీళ్ళకు చన్నీళ్ళు తోడుగా సంసారం సాగిపోతున్నది, నలుగురుపిల్లల్లో ఎవరికో ఒకరికి మందులు నెలనెలా డాక్టరుకు డబ్బు చెల్లించాలి. నెలకు నలభైరూపాయల అద్దె కట్టాలి. పిల్ల పాలకు నెలకు పదిరూపాయ లవుతున్నది కాఫీపాలకు పదిరూపాయిలవు తుంది. బియ్యం, ఉప్పు, మిరపకాయలు

కుటుమాలు, అలకనూలుతో తయారగు మీవస్త్రములు మెత్తగాను, గటిగాను వుండవలెనంటే టవర్ మార్కు ఉత్తమశ్రేణి నూలు చాల ఉప యుక్తమైనదని నిర్ణయింపబడినది ఇది చౌకగాను, పిడులుగాను లభించును
జె. కె. కాటన్‌మాన్యుఫాక్చరర్స్, లి.
కమలాటవర్ కాన్పూర్.

# ★ చర్విత చర్వణం ★

అబ్బబ్బ ఎన్ని కొనాలి? అన్నీ కొనవలసినవే గదా? తెల్లవారిలేస్తే రూపాయ కాగితం మారిస్తే మధ్యాహ్నంవరకూ కూడా వుండడం లేదు. ఇటువంటి పరిస్థితులలో పనిమనిషిని పెట్టడం ఎట్లా సాధ్యమవుతుంది? పనిమనిషిని పెడితేమాత్రం తన సమస్యలు పరిష్కారమవుతవా? సత్యవతి ఆలోచిస్తుంది. ఆలోచించగా ఆలోచించగా ప్రతిరోజూ కొంతదూరం పోగా, పోగా ఎక్కడో ఒకచోట ఆలోచనలు ఆగిపోతవి.

* * *

రామారావు టైప్ మెషిన్ ముందర కూర్చుని ఆలోచిస్తున్నాడు. ఆఫీసరు వూళ్లో లేడు. కనుక టైపుయంత్రానికీ తనకూ తేడా కనిపిస్తున్నది. తను ఒత్తితే కీ బోర్డు టకటకా మంటుంది. తన వేళ్ళ దయాభిక్షాల మీద కీబోర్డు గమనం ఆధారపడి వుంటుంది. ఆఫీసరు దయాదాక్షిణ్యాలమీద తన వేళ్లగమనం ఆధారపడి వుంటుంది. ఇవాళ్ళ ఆఫీసరు వూళ్లో లేడు. కాంపుకు వెళ్ళాడు. ప్రొద్దుటి టపాలో ఆయనవద్దనుంచి వచ్చిన అర్జెంటు కాగితాలన్నీ టకటకా టైపు చేశాడు తాను. మూడుగంటకల్లా పని అయిపోయింది. అకౌంటెంట్ సుబ్బారావు నవ్వుతూవచ్చాడు రామారావు దగ్గరికి.

"ఏం రామూ....విశేషాలేమిటి?"

రామారావు ఆలోచనలకు అంతరాయం ఏర్పడ్డది.




ఆంధ్ర ఏజెంట్లు: మెసర్సు. పి. ఆర్. ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

"నిశ్కర్రా బ్రదర్. ఏమిటివిశేషాలూ?" అన్నాడు సుబ్బారావు మళ్ళీ.

"ఊ...విశేషాలేమిటి?" అన్నాడు రామారావు మత్తుగా.

"ఏం...పని తక్కువయి నట్టున్నది, బాస్ లేడుగా. పరధ్యాన్నంగా వున్నట్లున్నావ్" అన్నాడు సుబ్బారావు.

"సరేగాని...విశేషాలేమిటి?"

"విశేషాలేమి ఏడ్చినయ్. పెద్దపిల్ల నాలుగురోజులనుంచీ లేవడంలేదు. డాక్టరు పది రూపాయలమందులు రాసిచ్చాడు. నెలాఖరుకదా? నువ్వేమన్నా...."

"సరే...బాగా అడిగావు నెలాఖరు దాకవస్తే నీ దగ్గర ఏమన్నా ఉంటూవచ్చిందేమో? నా దగ్గర మొదటివారంనుంచీ ఖాళీ. ఇంట్లో అన్నంతినడం, అయ్యర్ హోటల్లో కాఫీతాగడం, నాయర్ కొట్లో సిగరెట్లూ, వక్కపొడీ...ఇదేమనసంగతి. క్షమించాలి. పదిరూపాయలు కాదుగదా పది దమ్మిడీలు కూడా లేవు. భాయీ."

"నువ్వూ అట్లాగేఅన్నావూ! పొద్దుటినుంచీ కనీసం పదిమందినైనా అడిగాను. లాభంలేకపోయింది. మళ్ళీ ఫస్టున సర్దుతాను. ఎక్కడైనా చూచిపెడుదూ పుణ్యంవుంటుంది."

"ఉంటే ఇంత యిదిగా అడగాలా? ఇదివరకు ఎప్పుడైనా లేదన్నానా? ఈ నెల నా పనీ చాలా కటాకటిగావున్నది. ఈ నెలలో పాతఅప్పులు నలభయిదాదాకా సర్దాను. ఎందుకు సర్దానంటావేమో? సంవత్సరాది వస్తున్నది. పదేండ్ల పెద్దపిల్ల చిరిగిన గుడ్డలతో తిరుగుతున్నది. ఇక ఇల్లాలి సంగతి చెప్పనే అవసరంలేదు. రెండు పాతచీలికలతో కాలక్షేపం చేస్తున్నది. పాత బాకీలు సర్దితే రెండుమూడు రోజులలో మళ్లీ యేమన్నా పుడుతుందేమో నన్న ఆశతో..."

"అవునుగాని ఇందాక శంకరం వచ్చాడెందుకూ?"

"వాడికీ డబ్బు అప్పుకావాలిట."

"నీ దగ్గర తీసుకున్న పదీ ఇవ్వలేదా ఇవాళ."

"ఇచ్చాడు. కాని, పదీ చాలా అవసరం నాకు భాయీ."

"మరి ఇవ్వననక లేవంటా వెందుకూ!"

"ఇదే నీతో తంటా చెపితే అర్థంచేసుకోవు. నీ బుర్రకు నీ సంగతే తప్ప ఇతర విషయాలేమీ ఎక్కవు. పో... తీసుకుపో. ఆశే వేధించకు" అన్నాడు రామారావు పదిరూపాయల కాగితం సుబ్బారావుమీద విసరివేసి........

* * *

"ఈ చాకిరీ చెయ్యలేక నా నడుం విరిగిపోతున్నది."

"...................."

"ఎల్లుండే పండగ. నా సంగతి ఎట్లా వున్నా ఆ పిల్లలకన్నా నాలుగు గుడ్డ ముక్కల సంగతి చూడండి."

"... ......... .."

"నా నోరు పారేసుకోడమే గాని... పెదిమ కదల్చలేం."

"అట్లాగే."

"అట్లాగే యేమిటి? ఎల్లుండే పండగ పిల్లలకు గుడ్డలు."

"అట్లాగే తీసుకువస్తాను"

"ఇంకా యెప్పుడు? ఇవాళ్ళ ఇస్తేనేగాని రేపుసాయంకాలానికన్నా తయారుకావు. మీరు బజారుకు వెళ్ళేది ఎప్పుడూ? గుడ్డలు తెచ్చేదెప్పుడూ? ."

"మాస్తూనేవున్నావుగా తీరిక దొరకడం లేదు. ఎంతసేపూ ఇల్లూ ఆఫీసూ సరిపోతున్నది."

"పోనీ నేనువెళ్ళి తీసుకువస్తాను. డబ్బు ఇవ్వండి"

"బాగావున్నది అదివుంటే నీచేత ఇంతగా చెప్పించుకోడం దేనికి?"

"ఒకప్పుడు మనదగ్గర డబ్బుంది కనుకనా ఇవాళ లేకపోవడానికి? ఎప్పటికప్పుడు దిన దినగండం వెయ్యేండ్లాయువేగా? మన తరువాత ఉద్యోగాలలో చేరినవాళ్లను చూడండి. ఏదో ఒకటి ఏర్పరచుకొంటున్నారు. ఎంగుకయినా చేసుకుపుట్టాలంటారు ఇదేనేమో?"

"నువ్వనేది ఏమిటి?"

"అదేమంటే కోపం ఇవ్వవలసినవాళ్లను అడగరు ఉన్నప్పుడు బాబ్బాబనే వాళ్లకు ఎంతపడితే అంతా యిస్తారు"

"నువ్వుచెప్పేదేమిటో నాకు తెలియడం లేదు"

"నేను సంస్కృతం మాట్లాడడం లేదు. హిందీరాదునాకు——నా మాటలు అర్థంకాక పోవడానికి."

"అర్థమవుతూనేవున్నది"

"ఏమి అర్థమవుతున్నది నాబొంద"

"అవును నేను చేతకానివాణ్ణి. నా వల్ల యేమీకాదు. పిల్లలకు గుడ్డలు కుట్టించలేను. నీకు చీరెలూ నగలూ కొనలేదు. ఇదేగా నువు చెబుతున్నదీ?"

"ఉన్నమాట అంటే ఉడుకెక్కువ. ఇరుగుపొరుగువాళ్ళను చూడండి. ఎంత సరదాగా వుంటున్నారో? ఎప్పుడూ ప్రతిదానికీ డబ్బులేదు. డబ్బులేదు. అనే మాట తప్ప మరొకటి కనిపించదుగదా! ఆ గోపాలానికి మన కన్న తక్కువజీతమేగా. చూడండి ప్రతి పండగక్కీ చీరె తెస్తాడు. పిల్లలకు గుడ్డలు కుట్టిస్తాడు."

"అవును నేనూ అదేఅడుగుతున్నాను"

"మళ్ళీ వన్నే చెప్పమంటారేమిటండీ"

"మరి ఏమిచెయ్యమంటావ్? నాకు చేతకావడంలేదు. నువన్నా జాగ్రత్తగా నడుపుకొస్తే బాగుంటుంది గదా?"

"నడిపేందుకు ఇక్కడ ఏమున్నదీ? డబ్బుకావాలి? ఎట్లాగన్నా డబ్బుతీసుకురండి అదీకావలసింది"

"చేతనైనట్లు తీసుకువస్తునే ఉన్నానుగా."

"ఆ తీసుకువస్తున్నారు. సరిగ్గా ఖర్చు పెడితే వారంరోజులకన్నా చాలదు"

"అందుకని ఏమి చెయ్యమంటావ్"

"నన్నడిగితే నాకేం తెలుస్తుంది? డబ్బుకావాలి. డబ్బుమాత్రం ఎందుకూ? పిల్లలకు గుడ్డలుకావాలి. నెయ్యి అయిపోయింది. వెన్నతీసుకురావాలి, బొగ్గులు అయిపోయినయి. ఈ పూటబియ్యం అప్పుతెచ్చాను. ఇక మీ యిష్టం"

"అంతకంటే నువ్వు చేయగలిగిందే మున్నదీ? పగలల్లా ఆఫీసులో చాకిరిచేసి ఇంటికివస్తే ఇదీ వరస"

"అవును ఆఫీసులో పనిచేసి మీరు అలసిపోయారు ఇంట్లో పనిలేకుండా కూర్చొని మీరు రాగానే రాద్ధాంతం చేస్తున్నాను........."


"ఆమాట నేను అనలేదు. ఎందుకూ అట్లా గోలచేస్తావు. ఈ యిల్లుకట్టుకొని నువ్వే వూరేగు" అంటూ రామారావు గబగబా బయటికి వెళ్ళాడు..... .


* * *

అవును. సత్యవతి చెప్పిన విషయాలు నిజమే. పిల్లలగుడ్డలు చినిగిపోయినవి గదా. పండగపేరుతోనైనా గుడ్డలు కుట్టిస్తే రోజూ వాళ్లు తొడుక్కోడానికి ఉపయోగపడతవి గదా. తనుమాత్రం ఆ మాట కాదన్నాడా? కాదనడానికి ఆ విషయం తనకు తెలియదా యేమిటి? తెలుసు. తెలిసి తనేమిచేశాడూ? వెనకచేసిన అప్పులు తీర్చకుండా కొత్త అప్పులు చెయ్యడం ఇష్టంలేక గుడ్డలు కొనలేదు ఇంట్లో అన్నీ సరిగ్గా ఇవాళ్ళనే ఎందుకు అయిపోవాలి? వాడుకుంటే మరి అయిపోవా? అయిపోతవి. అయిపోగానే మళ్ళీ తెచ్చుకోవాలి. ఇంట్లో నిత్యావసర వస్తువులు అయిపోయినప్పుడల్లా ఆఫీసువాళ్లు జీతమివ్వరుగదా? జీతంవచ్చినప్పుడే నెలకు కావలసినవన్నీ కొందామని ఎంతప్రయత్నించినా సాధ్యపడడంలేదుగదా? అక్కడికీ ఆ పొలంమీద వచ్చేదానితో కొంత వరకు అప్పులుతీరుస్తూనేఉన్నాడు అయినా ఈ ఆడవాళ్ళకు ఇంత తొందరేం? ఇంత తొందరగా బయటబడతారేం? పిల్లలు చిరిగిపోయినగుడ్డలతో తిరుగుతుంటే బాధపడేది తానుఒకర్తె అయినట్లు మాట్లాడుతుందేం? ఇంట్లో బొగ్గులూ, బియ్యం, నెయ్యి అయిపోయినవని తనకు తెలియదా? తీసుకువద్దామని తనుమాత్రం అనుకోనడంలేదా? ఈ కొద్దిలోనే ఇంతగా అరుచుకోవలసిన అవసరమేమి వచ్చింది! ఇంట్లోకి కావలసినవి తీసుకురాకుండా ఈ పదిహేనేండ్లలో ఒక్కసారయినా ఎవరికన్నా ఇబ్బంది పెట్టాడా? ఆ సంగతి సత్యవతికి తెలియదా? తెలుసు. కనుక ఇంట్లోకి కావలసినవి లేవని కాదు ఆమె ఆందోళన. పండక్కి గుడ్డలుకావాలి. ఇవాళ్లనైనా గుడ్డకొని టెయిలరుకు యిస్తేనేగాని గుడ్డలు తయారు కావు అవును. సత్యవతి ఆందోళనపడవలసినదే. కాని, గుడ్డలు ఎట్లాతీసుకురావాలి అని ఆలోచిస్తూ దిగులుగా రామారావు గాంధీ చౌక్ దాకా నడిచాడు ఇక అక్కడినుంచి అందరూ తన శత్రువులే. ప్రతికొట్లోనూ కాకపోయినా, చాలా కొట్లల్లో రూపాయో అర్థరూపాయో తను ఇవ్వవలసివుంటుంది

మెర్క్యురీలైట్ వెలుగుతోంది. మునిసిపల్ లైబ్రరీలోనుంచి రేడియో పాడుతోంది. జనం గబగబా నడుస్తున్నారు. హోటళ్లల్లోనుంచి కొందరు కొంపలన్నీ అంటుకుపోయినంత హడావిడిగా బయటికి వస్తున్నారు. మరికొందరు అంతకంటే హడావుడిగా ఒకరినొకరు తోసుకుంటూ హోటళ్లల్లోకి వెళుతున్నారు వచ్చేపోయేవాళ్లను చూస్తూ ఒక పిన్ వర్క్స్ షాప్ బయట నుంచున్నాడు రామారావు.

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
రెండు భాగములు
ఒక్కొక్క భాగం రు. 3-8-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.




శ్రీవత్స వారి
శ్రీ కాఫ్
దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము

# చర్విత చర్వణం

"అల్లాగే.... సుద్దకేమున్నా కావాలా? మా వాడి కొట్టున్నది. కాస్త కనిపెట్టి వుండండి."

"దానికేమున్నది కాని మీవాడి కొట్టు ఎక్కడ? డబ్బుకు కాస్త ఆగుతాడా?"


"దానికేముందండయ్యా. మీ దగ్గరుంటే ఒకటి మా దగ్గరుంటే ఒకటేనా. పదండి నేనేవచ్చి చెబుతాను వాడికి."

* * *

అవును....ఆయనమాత్రం ఏమిచేస్తారూ? జీతం చాలడంలేదు. ఇంకా ఎక్కువ డబ్బు కావాలి. పిల్లలయితే ఎక్కువవుతున్నారు గాని ఆదాయం పెరగడంలేదు. చేతనైనట్లు ఆయనకూడా సర్దుకుపోతునే ఉన్నారు. కాని, ఇవాళ్ళ అంతకోపం దేనికిరావాలి?

ఎల్లుండే సంవత్సరాదిపండుగ. ఉగాది. ఉగాది తన పుట్టినరోజు. పెద్దపాప పుట్టినరోజు కూడా. జీవితంలో మరొక సంవత్సరం గడిచిపోతున్నది. ఆ పిల్లలూ. యీ సంసారం మరొక సంవత్సర జీవితంలో ప్రవేశిస్తారు. అందుకు దగ్గ ఆనందం అవసరంలేదా? తానుమాత్రం ఏమి అడిగింది? నగలుచెయించమని పోరుపెట్టలేదే? సినిమాలకూ, సర్కసులకూ, నాటకాలకూ షికార్లకూ తీసుకువెళ్ళమని గోల

"దండాలండీ..." అన్నాడు కోమటి రంగయ్య.



ఉన్ని ఉత్పత్తిదారు (కాశ్మీర్ దృశ్యం)

"నమస్తే..." అన్నాడు రామారావ్.

"అమ్మగారు పాపచేత చీటీపంపించారు. బియ్యం, పెన్నా, బొగ్గులూ... మొత్తం 20 రూపాయలు సామాన్లంటయ్. పంపించమంటారా!"

"పంపించు."

చెయ్యలేదే? ఇంట్లోకి కావలసిన వస్తువుల సంగతి చెప్పింది. ఎందుకు చెప్పాలి? ఇంట్లోకి కావలసిన వస్తువులు తీసుకురావాలని ఆయనకు తెలియదా? ఆయనంతట ఆయన కాక తను చెప్పితేనే ఇన్నియేండ్లూ గడిచినవా? కాదు సంవత్సరాదిపండుగ పుట్టిన రోజూ కలిసి కలిగించిన ఆనందంవల్ల తను కొంచెం తొందరపడ్డది. ఆ తొందరలో ఆయన మనస్సుకు కష్టం కలిగించేమాట అని వుంటే అనివుండవచ్చు. అంతమాత్రాన అంతగా కోపంతెచ్చుకొని ఆయన ఇంట్లోనుంచి ఎందుకు వెళ్లినట్లూ? ఆయనవుంటేనే ఈ పిల్లలను సర్దడం తనవల్ల కాదే అటువంటప్పుడు ఈ కోపంతో......అనుకొని అప్రయత్నంగా వస్తున్న కన్నీళ్లను అపుకొంటూండగా బొగ్గులబస్తా, బియ్యం, పెన్నపూస తీసుకొని కోమటిరంగయ్య కొట్లో గుమాస్తా శాస్త్రివచ్చాడు.

"నాన్నగారేడీ" అన్నది పాప.

"గుడ్డలు పట్టిస్తున్నారు. ఇవి తీసుకువెళ్లి ఇంటిదగ్గర ఇచ్చిరమ్మన్నాడు మా షావుకారు." అన్నాడుశాస్త్రి.

* * *

"గుడ్డలు చాలా తక్కువ ఖరీదువి."

"ఈ చీర ఎంత అయింది?"

"పన్నెండూ."

"మరి ఆ రెండోదో?"

"అది పదిహేనున్నర."

"మిగతా గుడ్డలూ"

"అవన్నీ కలిసిపదిహేనూ. కాని, గుడ్డలు ఏమంత బాగుండలేదు."

"ఫరవాలేదు. బాగుండడానికి అంతేమిటి? ఎంతలో చేసుకున్నా చేసుకోవచ్చు అందరికీ అన్నీ అమరినయ్. మరి మీకో."

"నాకా... నాకెందుకూ?"

"అప్పుడైందీ మీసంగతి దాచేవాళ్లు అటువైపునా, ఇటువైపునా...."

"ఇంకా నీకు ఆ పిచ్చిపోలేదు. చిన్నపిల్లంకాదు. మనసంగతి మనమే చూచుకోవాలి. మనం ఎవరిసంగతి చూస్తున్నామని, మనసంగతి చూడ్డానికి ఇతరులు వస్తారూ?"

"సరే ఎప్పుడూ ఉన్నదేగా యీ వితండవాదన. పిల్లలందరూ పడుకొన్నారు. ఇక స్నానానికి లేవండి నాలుగుమెతుకులు నోట్లో వేసుకొని పడుకుందాం మళ్ళీ ఆ పసిది లేచిందంటే తిండి తిననివ్వదు."

"ఇదుగో లేస్తున్నా. తప్పేదేమున్నది కనుక." ★